# వివాహ పన్ను రద్దు చేసిన తొలి విజయనగర రాజు?

## విజయనగర సామ్రాజ్యం

సంగమ వంశానికి చెందిన హరిహర, బుక్కరాయలు క్రీ.శ. 1336లో తుంగభద్రానదీ తీరంలో మాధవ విద్యారణ్య స్వామి సహకారంతో విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు. సోదరులైన వీరిద్దరూ ప్రారంభంలో కాకతీయ ప్రతాపరుద్రుడి కొలువులో సేనానులుగా ఉండేవారు. క్రీ.శ. 1323లో కాకతీయ రాజ్యాన్ని మహమ్మద్ బిన్ తుగ్లక్ ఆక్రమించడంతో హరిహర, బుక్కరాయలు కర్ణాటకలో 'కంపిలి' రాజ్యానికి వలస వెళ్లారు. తర్వాత ఢిల్లీ సుల్తాన్ మహ్మద్ బిన్ తుగ్లక్ వీరిని ఇస్లాం మతంలోకి మార్చి ఆనెగొంది, కంపిలి ప్రాంతాలకు పాలకులుగా నియమించాడు. కాలక్రమంలో 1336–1340 మధ్య వీరు ఢిల్లీ సుల్తాన్‌లను ధిక్కరించి స్వతంత్రంగా విజయనగర రాజ్యాన్ని స్థాపించారు. ముస్లిం రాజులపై విజయ సూచకంగా 'విజయనగరం'గా, విద్యా విషయంలో సాధించిన అభివృద్ధి కారణంగా 'విద్యానగరం'గా ఇది చరిత్రలో పేరుపొందింది.

విజయనగర సామ్రాజ్య స్థాపన విషయంలో చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. విజయనగర రాజ్య నిర్మాత హోయసాల రాజు మూడో వీరభల్లాలుడని ఫెరిస్టా రచన ఆధారంగా రెవరెండ్ ఫాదర్ హెరాస్ పేర్కొన్నారు. ఈ రాజ్య నిర్మాత హరిహర బుక్కరాయలేనని, 'విస్మృత సామ్రాజ్యం' (ది ఫర్గాటెన్ ఎంపైర్) గ్రంథ రచయిత రాబర్ట్ సీవెల్ నిర్ధారించారు. అధికమంది చరిత్రకారులు ఈయన అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారు. హరిహరుడు కన్నడ వారా, తెలుగువారా అనే విషయంలోనూ వివాదం ఉంది. స్థానిక చరిత్రలు, బదౌనీ, న్యూనిజ్ రచనల ఆధారంగా హరిహరరాయలు తెలుగు వారేనని ప్రసిద్ధ చరిత్రకారుడు డాక్టర్ నేలటూరి వెంకట రమణయ్య నిర్ధారించారు. స్థానిక చరిత్రల ఆధారంగా హరిహర, బుక్కరాయలు కాకతీయ ప్రతాపరుద్రుని సేనానులని, మంగళ నిలయవాసియైన 'సంగముని' కుమారులని చరిత్రకారులు పేర్కొన్నారు. 1336–40 మధ్య కాలంలో హరిహర, బుక్కరాయలు రాజధానిని 'ఆనగొంది' నుంచి హంపీ విజయనగరానికి మార్చారు.

### ఆధారాలు

మాధవ విద్యారణ్యుని 'కాలజ్ఞానం'లో విజయనగర పాలకుల వివరాలు, విద్యారణ్యుని వృత్తాంతం, రాజ్యస్థాపన వివరాలున్నాయి. ఒకటో రాజనాథ డిండిముడు రచించిన సాళువాభ్యుదయం, రెండో రాజనాథ డిండిముడు రచించిన అచ్యుత రామాభ్యుదయం, అరుణగిరినాథ డిండిముడు రచించిన సోమవల్లీ యోగానంద ప్రహసనం, రామభద్రాంభిక రాసిన రఘునాధాభ్యుదయం, స్థానాపతి తెలుగులో రచించిన రాయవాచకం, కంపిలి రాయచరిత్ర, కృష్ణరాయవిజయం, తిరుమాలాంబిక రచించిన చారిత్రక గ్రంథాలు విజయనగర సామ్రాజ్య చరిత్రకు ప్రధాన ఆధారాలుగా ఉన్నాయి. మాధవ సాయన మంత్రి చేసిన వ్యాఖ్యానాల ద్వారా సంగమ వంశ వివరాలు తెలుస్తున్నాయి. రెండో బుక్కరాయల ఆస్థాన వైద్యుడు రాసిన 'వైద్యరాజ్యవల్లభం' లాంటి ఆయుర్వేద గ్రంథం, లక్ష్మీ నారాయణుడు రచించిన సంగీత సూర్యోదయం, కళింగ గజపతి ప్రతాపరుద్రుడి సరస్వతీ విలాసం, శ్రీకృష్ణదేవరాయలు రాసిన తెలుగులో పంచకావ్యమైన ఆముక్తమాల్యద (విష్ణుచిత్తీయం), అల్లసాని పెద్దన 'మనుచరిత్ర' లాంటి గ్రంథాలు నాటి రాజకీయ, మత, సాంఘిక పరిస్థితులను

*మూడు శతాబ్దాల పాటు దక్షిణాపథ చరిత్రలో హిందూ సంస్కృతిని సముద్ధరించడంలో పేరొందిన చివరి హిందూ రాజ్యంగా విజయనగర సామ్రాజ్యం ప్రసిద్ధి చెందింది. భారతీయ సంస్కృతికి పునరుజ్జీవనం కల్పించింది. విజయనగర రాజులతో బహమనీ సుల్తాన్లు నిరంతరం యుద్ధాలు చేయడం వల్ల వారు ఉత్తర భారతదేశం వైపు దృష్టి సారించలేకపోయారు.*



వివరిస్తున్నాయి.

**విదేశీ యాత్రికుల కథనాలు:**

- మొరాకో (ఆఫ్రికా) దేశస్థుడైన ఇబన్ బటూటా అనే యాత్రికుడు మొదటి హరిహరుని కాలం నాటి విజయనగర పరిస్థితులను వివరించాడు.
- వెనీస్ (ఇటలీ) యాత్రికుడైన నికోలా డీ కోంటీ మొదటి దేవరాయల రాజ్యాన్ని సందర్శించి రాజ్య విస్తరణ, నాటి సాంఘిక పరిస్థితులను వివరించాడు.
- పారశీక (పర్షియా) యాత్రికుడు అబ్దుల్ రజాక్ రెండో దేవరాయల కాలం నాటి పరిస్థితులను వర్ణించాడు.
- డొమింగో పయస్ (పోర్చుగీసు) అనే యాత్రికుడు శ్రీకృష్ణదేవరాయల వ్యక్తిత్వం, రాజ్య పాలనా స్వరూపం, నాటి సంపద, రక్తతర్పణాలు, ఆచార వ్యవహారాల గురించి వివరించాడు.
- పోర్చుగీసు యాత్రికుడైన న్యూనిజ్ కృష్ణదేవరాయలు, అచ్యుతదేవరాయల కాలం నాటి పరిస్థితులను గ్రంథస్థం చేశాడు.
- కృష్ణదేవరాయల కాలంలో వచ్చిన మరో పోర్చుగీసు యాత్రికుడు 'ఎడ్వర్డో బార్బోసా' నాటి పాలనా విధానాన్ని వర్ణించాడు.
- రష్యా వ్యాపారస్థుడు అస్తినాసియన్ నికితిన్ 1470లో దక్కన్ బహమనీ రాజ్యాన్ని సందర్శించి, నాటి న్యాయస్థానాలు, సైన్యం, ప్రజల స్థితిగతులను వివరించాడు.
- ఎడోవికో–డి–వర్తెమా (ఇటలీ దేశస్థుడు) గోవా, కాలికట్ ఓడరేవులు, విజయనగర రాజ్య పరిస్థితులను వివరించాడు.

**శాసనాధారాలు:**

- మొదటి హరిహరరాయలు వేయించిన 'బాగపల్లెసి' తామ్ర శాసనం ఆయన విజయాలను తెలియజేస్తోంది.
- కంపన కుమారుడు రెండో సంగముడు వేయించిన బిట్రగుంట దాన శాసనం 'అయిదుగురు సంగమ సోదరుల' వంశావళిని విశదీకరిస్తోంది.
- రెండో హరిహరరాయల చెన్నరాయ పట్టణ శాసనంలో ఒకటో బుక్కరాయలు జయించిన ప్రాంతాల గురించి వివరిస్తోంది.
- శ్రీరంగ పట్టణం తామ్ర శాసనం రెండో దేవరాయల విజయాల గురించి తెలుపుతోంది.
- ఇమ్మడి నరసింహారాయల 'దేవులపల్లి' రాగి శాసనం సాళువ రాజుల వంశావళిని విశదీకరిస్తోంది.

**నాణేలు:** విజయనగర రాజులు అధిక సంఖ్యలో బంగారు నాణేలు ముద్రించారు. వీటిని వరహాలు, పగోడాలు, ఫణాలని పిలిచేవారు. వీటిలో కొన్ని పూర్తి వరహాలు, అర్ధ వరహాలుగా ముద్రించారు. నాణేల వెనుకభాగంలో దేవతలు, నంది, ఏనుగు, గండభేరుండ, బాలకృష్ణ, లక్ష్మీదేవి, వేంకటేశ్వరుడి బొమ్మలు ముద్రించారు. నాణేనికి ఒకవైపు దేవనాగరి లిపి, మరోవైపు వైష్ణవ సంప్రదాయ బొమ్మలు ముద్రించారు. కొన్ని నాణేలపై కన్నడ లిపి కూడా కనిపి

**General Studies**

తెలంగాణ చరిత్ర

స్తోంది. ఈ నాణేల ద్వారా నాటి రాజకీయ చరిత్ర, మత విశ్వాసాలు, ఆర్థిక పరిస్థితులు తెలుస్తున్నాయి.

### రాజవంశాలు

**సంగమ వంశం:** క్రీ.శ. 1336 నుంచి 1676 వరకు విజయనగర సామ్రాజ్యాన్ని సంగమ, సాళువ, తుళువ, ఆరవీటి వంశాల వారు అవిచ్ఛిన్నంగా పాలించారు. తొలి రాజవంశం సంగమ వంశ సామ్రాజ్య స్థాపకులైన హరిహర, బుక్క సోదరులు సంగముడి కుమారులు కావడంతో సంగమ వంశమని పేరొచ్చింది. ఈ వంశంలో మొదటి హరిహర రాయలు 1336 నుంచి 1356 వరకు పాలించారు. 1339 నాటికి తూర్పున బంగాళాఖాతం నుంచి పశ్చిమాన అరేబియా సముద్రం వరకు రాజ్యాన్ని విస్తరించారు. ఈయనకు 'పూర్వ, పశ్చిమ సముద్రాధిపతి' అనే బిరుదు ఉంది. దక్కన్ బహమనీ విజయనగర రాజుల మధ్య సంఘర్షణ మొదటి హరిహరుని కాలంలోనే ప్రారంభమైంది. కృష్ణా – తుంగభద్ర నదుల 'అంతర్వేది భూమి' ఈ సంఘర్షణలకు మూల కారణం. దీన్నే 'రాయచూర్ దోబ్' అంటారు. ఈయన కాలంలో మొరాకో (ఆఫ్రికా) యాత్రికుడు 'ఇబన్ బటూటా' విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించాడు.

మొదటి హరిహర రాయల మరణానంతరం ఆయన సోదరుడు మొదటి బుక్కరాయలు 1356 నుంచి 1377 వరకు పాలించాడు. ఈయన కాలంలోనే 'పెనుగొండ దుర్గం' నిర్మించారు. ఈయన కాలంలో జరిగిన మధుర (తమిళదేశం) ఆక్రమణ ముఖ్యమైంది. ఈయన కుమారుడు కుమార కంపన మధురను జయించి, విజయనగర రాజ్యంలో విలీనం చేశారు. మొదటి బుక్కరాయలు 1374లో చైనాకు రాయబారిని పంపినట్లు మింగ్ వంశ చరిత్ర ద్వారా తెలుస్తోంది. బుక్కరాయలు శైవ మతాన్ని, సంస్కృత, ఆంధ్ర భాషలను ఆదరించారు. సాయన, మాధవులు అనే కవులు ఈయన ఆస్థానంలో వేదాలకు భాష్యాలు రాశారు. నాచన సోమనాథుడు ఈయన ఆస్థానంలోని వారే. మొదటి బుక్కరాయలు, మహ్మద్‌షా మధ్య 'ముద్గల్' కోట కోసం జరిగిన యుద్ధంలో బహమనీ సుల్తాన్లు మొదటిసారిగా ఫిరంగులను వాడారు. భారతదేశంలో ఫిరంగి దళాలను ఉపయోగించిన తొలి యుద్ధం ఇదే.

మొదటి బుక్కరాయలు తర్వాత రెండో హరిహర రాయలు 1377 నుంచి 1404 వరకు పాలించారు. ఈయన కొండవీటి రెడ్లు, రేచర్ల పద్మనాయకులతో యుద్ధాలు చేశారు. పానగల్లు కోటను ఆక్రమించారు. సింహళంపై దాడిచేసిన మొదటి విజయనగర రాజు ఈయనే.

విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరించడంలో ప్రధాన పాత్ర వహించిన సంగమ వంశ రాజుల్లో మొదటి దేవరాయలు ముఖ్యులు. ఈయన 1406 నుంచి 1422 వరకు పాలించారు. రెడ్డిరాజుల నుంచి ఉదయగిరి, మోటుపల్లి ప్రాంతాలను ఆక్రమించారు. మొదటి దేవరాయలు తుంగభద్రానదికి ఆనకట్ట వేయించి, 15 మైళ్ల పొడవు కొండ ప్రాంతాన్ని తొలిపించి, కాలువల ద్వారా విజయనగరానికి నీటి సౌకర్యం కల్పించారు. ఈయన కాలంలోనే ఇటలీ యాత్రికుడు నికోలా డీ కోంటీ విజయనగరాన్ని సందర్శించాడు.

సంగమ వంశ విజయనగర రాజుల్లో సుప్రసిద్ధుడు రెండో దేవరాయలు. ఈయననే ప్రౌఢ దేవరాయలుగా పిలుస్తారు. ఈయన ఏనుగుల వేటలో నేర్పరి. ఈయనకు 'గజబేంతకార' బిరుదున్నట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. రెండో దేవరాయల పాలనా కాలం 1422 – 1446.

సైన్యాన్ని పటిష్టం చేయడానికి అధిక సంఖ్యలో ముస్లింలను సైన్యంలో చేర్చుకున్నారు. వ్యవసాయాభివృద్ధికి హరిద్రా ఆనకట్టను బాగు చేయించారు. బహమనీలతో రెండుసార్లు యుద్ధం చేశారు. రాజ్యాన్ని ఉత్తరాన గుల్బర్గా నుంచి దక్షిణాన సింహళం వరకు, తూర్పున బెంగాల్ నుంచి పశ్చిమాన మలబార్ వరకు విస్తరించారు. ఈయన శైవ మతాభిమాని. ముస్లింలకు మత స్వేచ్ఛనిచ్చి, మసీదులు నిర్మించారు. కన్యాశుల్కాన్ని నిరుత్సాహపరిచి, కన్యాదాన సంప్రదాయాన్ని ప్రోత్సహించారు. పారశీక రాయబారి 'అబ్దుల్ రజాక్' ఈయన ఆస్థానాన్ని సందర్శించాడు.

రెండో దేవరాయలు స్వయంగా కవి, పండితుడు సంస్కృత భాషలో మహానాటక సుధానిధి, వృత్తి అనే గ్రంథాలు రచించారు. 'వృత్తి' బ్రహ్మసూత్రాలపై వ్యాఖ్యానం. ఈయన కొలువులోని సంస్కృత కవి అరుణగిరినాథ డిండిముని ఓడించి, శ్రీనాథుడు కనకాభిషేకం పొందారు. 'ప్రభులింగలీల' కన్నడ రచయిత చామరసు ఈయన ఆస్థానంలోని వారే. రెండో దేవరాయలు 'ముత్యాలశాల' పేరుతో సాహిత్య సమావేశాలను నిర్వహించేవారు. దేవరాయల తర్వాత ఆయన కుమారుడు రెండో విజయరాయలు, ఆ తర్వాత రెండో విజయరాయల కుమారుడు మల్లికార్జునుడు 1447 వరకు పాలించారు. ఈ కాలంలో శత్రు రాజులైన బహమనీలు, ఒరిస్సా గజపతులు తిరిగి విజయనగరంపై దాడులు ప్రారంభించారు. చివరకు 1485లో విరూపాక్షరాయల కాలంలో సంగమ వంశం పూర్తిగా అంతమైంది.

**సాళువ వంశం (క్రీ.శ. 1486–1505):** సాళువ వంశస్థులు కర్ణాటకలోని కల్యాణి ప్రాంతానికి చెందినవారు. ఈ వంశానికి చెందిన మంగరాజుకు 'సాళువ' అనే బిరుదు ఉంది. ఈయన తర్వాత గుండరాజు రాజ ప్రతినిధి అయ్యారు. గుండరాజు కుమారుడు సాళువ నరసింహరాయలు. ఈయన విరూపాక్షరాయల కాలంలో సామంతుడిగా పనిచేశారు. ఈయన 1485లో సంగమ వంశం చివరి రాజైన ప్రౌఢరాయల నుంచి విజయనగర రాజ్యాన్ని ఆక్రమించారు. కొన్నాళ్లు చంద్రగిరికి సామంతరాజుగా పనిచేశారు. ఈయన ఆస్థానంలో సాళువాభ్యుదయం రాసిన రాజనాథ డిండిముడు, తెలుగులో శృంగారశాకుంతలం, జైమినీ భారతం రాసిన పిల్లలమర్రి పినవీరభద్రుడు ప్రముఖులుగా వెలుగొందారు. సాళువ నరసింహరాయలకు 'రాయమహారసు' అనే బిరుదు ఉంది. ప్రసిద్ధ వాగ్గేయకారుడు, పదకీర్తనా సంకీర్తనాచార్యుడైన తాళ్లపాక అన్నమాచార్యుడు ఈయన సమకాలికులే. సాళువ నరసింహరాయలను విజయనగర రాజ్య దురాక్రమణదారునిగా కొందరు వర్ణించారు. ఈయన తర్వాత తిమ్మరాయడు, ఇమ్మడి నరసింహుడు పాలించారు. ఇమ్మడి నరసింహుడు రాజైనప్పటికీ, అధికారమంతా తన సైన్యాధ్యక్షుడైన తుళువ నరసనాయకుడి చేతిలో ఉండేది. 1503లో తుళువ నరసనాయకుడు మరణించిన తర్వాత 1505లో ఆయన కుమారుడు వీర నరసింహుడు ఇమ్మడి నరసింహుని వధించి, సింహాసనాన్ని అధిష్టించి తుళువ వంశాన్ని స్థాపించారు.

**తుళువ వంశం (1505–1576):** విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన మూడో రాజ వంశం తుళువ వంశం. దీన్ని వీర నరసింహరాయలు 1505లో స్థాపించారు. ఈయన 1509 వరకు రాజ్యమేలారు. పాలించిన అయిదేళ్లూ యుద్ధాలతోనే సరిపోయింది. మైసూరులోని తుళవనాడు వీరి జన్మస్థలం. అందుకే తుళువ వంశమని పేరొచ్చింది. వీరనరసింహరాయలు వివాహ పన్నును రద్దు చేసిన తొలి విజయనగర రాజుగా ప్రసిద్ధి పొందారు. ఉమ్మెత్తూర్ పాలకులను అణచివేసే ప్రయత్నంలో 1509లో మరణించారు. తర్వాత ఈయన సవతి తమ్ముడు శ్రీకృష్ణదేవరాయలు మంత్రి తిమ్మరసు సహాయంతో సింహాసనం అధిష్టించారు. తుళువ వంశంలో ఈయన అగ్రగణ్యులు. బీజాపూర్ సుల్తాన్ ఆదిల్‌షాను వధించి, కోవిల కొండను జయించారు. బీదర్‌లో మంత్రి బరీద్‌కు బందీయైన బహమనీ సుల్తాన్ మహ్మద్‌షాను విడిపించి ఆయనకు సింహాసనం అప్పగించి 'యవన రాజ్యస్థాపనాచార్య' బిరుదు పొందారు. ఉమ్మెత్తూర్, శివసముద్రం, పెనుగొండ దుర్గాలను జయించి 'దక్షిణ సముద్రాధీశ్వర' బిరుదు పొందారు. కొండపల్లి, రాజమహేంద్రి, కళింగలను జయించారు. విశాఖ జిల్లాలోని పొట్నూర్ వద్ద రాయలు విజయస్తంభాన్ని ప్రతిష్టించారు.